# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 15-08-2024** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **భారత దేశ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము 78 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.**
2. **ప్రపంచంలోనే భారత దేశం అయిదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు.**
3. **ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఇంటింటా జెండా కార్యక్రమం ఘనంగా జరుగుతోంది.**
4. **ఆంధ్ర ప్రదేశ్ లో పేదలకు తక్కువ ధరకే భోజనం అందించే అన్న క్యాంటీన్‌ను ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఈ రోజు ప్రారంభిస్తారు.**
5. **తెలంగాణా రాష్ట్రాన్ని పటిష్టమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు.**

==========================

ప్రపంచంలోనే భారత దేశం అయిదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడడం మనందరికీ గర్వకారణమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. 78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆమె జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎంతో సంబరంగా జరుపుకోవడానికి దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు సిద్ధమయ్యారని …., దేశ ఐక్యత …, గౌరవానికి ఈ వేడుకలు ప్రతీకగా నిలుస్తున్నాయని అన్నారు. ఆర్థిక …, క్రీడా …, మౌలిక వసతుల కల్పన రంగాలలో దేశం సాధించిన విజయాలను ఆమె ప్రశంసించారు. ఎందరో పోరాటాలు చేసిన ఫలితంగా భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని …., స్వాతంత్ర్య సాధనలో గిరిజనులు కీలక భూమిక పోషించారని అన్నారు. భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతిని వచ్చే ఏడాది మనం ఎంతో ఘనంగా జరుపుకొంటున్నామని రాష్ట్రపతి పేర్కొంటూ ….

…వాయిస్..

--------------------------

భారత దేశ 78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉప రాష్ట్రపతి జగ్ దీప్ ధంకడ్…. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ …., కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా …., ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్

...., తెలంగాణా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ....,.ఉభయ రాష్ట్రాల ముఖ్య మంత్రులు నారా చంద్రబాబు నాయుడు ..., ఎ. రేవంత్ రెడ్డి ...., ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి కె. పవన్ కళ్యాణ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. భారత దేశానికి పునాది వేసిన మహనీయుల నిస్వార్థ త్యాగాన్ని ...., అమేయ ధైర్య సాహసాలను మనకు స్ఫురణకు తీసుకు వచ్చే ఒక పవిత్ర సందర్భం ఈ రోజేనని వారు తమ తమ సందేశాలలో పేర్కొన్నారు.

---------------------------

చారిత్రాత్మకమైన ఎర్రకోటలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరి కొద్ది సేపట్లో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తారు. “”” వికసిత భారత్ ...2047 “” అన్న ఇతివృత్తంతో ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చి దిద్దే దిశగా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు పునరుత్తేజాన్ని అందించడానికి ఈ వేడుకలు ఒక వేదికగా దోహదం చేస్తాయి. ఎర్రకోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు దాదాపు ఆరు వేలమంది ప్రత్యేక అతిథులను ఆహ్వానించారు. ఈ ప్రత్యేక అతిథులలో యువకులు ...., గిరిజనులు ...., రైతులు ...., మహిళలు .... వంటి వారు ఉండడం విశేషం. ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన 84 మందికి ఈ వేడుకలలో పాల్గొనేందుకు ఆహ్వానం అందింది. వీరిలో నలుగురు అంగన్వాడీ ... ఆశా కార్యకర్తలు ...., రైతు ఉత్పత్తి సంస్థలకు చెందిన వారు ...., విద్యార్థులు ...., సర్పంచ్ లు ఉన్నారు. మరొక వైపు ... తెలంగాణా రాష్ట్రానికి చెందిన ఉపాధ్యాయులు ..., విద్యార్థులు ..., రైతులకు కూడా స్వాతంత్ర్య వేడుకలకు ఆహ్వానం అందింది. కాగా .... ఆకాశవాణి సహకారంతో రక్షణ మంత్రిత్వ శాఖ నిర్వహించిన వివిధ ఆన్ లైన్ పోటీలలో గెలుపొందిన మూడు వేల మంది విజేతలు కూడా ఉన్నారు.

---------------------------

భారత దేశ 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఉభయ రాష్ట్రాల ప్రజలు సంసిద్ధులయ్యారు. ఎన్.టి.ఆర్.జిల్లా విజయవాడ నగరంలో అధికారికంగా జరిగే కార్యక్రమంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటుండగా ...., తెలంగాణా రాష్ట్రంలోని హైదరాబాదు గోల్కొండ కోటలో జరిగే వేడుకలలో ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొంటారు. ఇందుకు సంబంధించి రెండు రాష్ట్రాల అధికారులు ఏర్పాట్లు చేశారు.

---------------------------

భారత దేశ 78 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసు ..., ఫైర్ సర్వీసు ...., హోం గార్డు ..., సివిల్ డిఫెన్స్ విభాగాల అధికారులకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పోలీసు పతకాలను ప్రకటించింది. దేశ వ్యాప్తంగా మొత్తం ఒక వెయ్యి 37 మందికి ఈ పతకాలను ప్రకటించారు. ఇందులో 213 మందికి పోలీసు మెడల్స్ ఫర్ గ్యాలంటరీ ...., 94 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు ...., 729 మందికి పోలీసు విశిష్ట సేవా పతకాలు ... మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీసు .... అందజేయనున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన 46 మందికి ఈ పురస్కారాలు లభించాయి.. ఈ పురస్కారాలు పొందిన వారిలో తెలంగాణా రాష్ట్రానికి చెందిన 21 మంది ..., ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన 25 మంది వున్నారు. కాగా ... తెలంగాణా రాష్ట్ర పోలీసు శాఖలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్యకు రాష్ట్రపతి గ్యాలంటరీ పతకం లభించడం విశేషం..

---------------------------

భారత స్వాతంత్ర్య సమరంలో ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రధాన

మంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు ఆంధ్ర ప్రదేశ్ ...., తెలంగాణా రాష్ట్రాలలో అన్ని ప్రాంతాల ప్రజలు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. పాఠశాలల విద్యార్థులు ..., ఉపాధ్యాయులు ...., యువకులు ...., మహిళలు పెద్ద ఎత్తున త్రివర్ణ పతాకాలు చేతబూని ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఆజాది కా అమృత్ మహిత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగా  కార్యక్రమం జరుగుతోంది. భారత దేశ పౌరులుగా జాతీయ సమైక్యత ..., సమగ్రతలను కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొంటూ వారు నినాదాలు చేశారు. మరొక వైపు ... వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ..., ప్రభుత్వ ..., ప్రైవేటు ఉద్యోగులు ..., ఇతరులు తమ తమ కార్యాలయాలు ...., ఇళ్లపై హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ పతాకాలను ఏర్పాటు చేసి తమ దేశ భక్తిని చాటుతున్నారు.....

-------------------------

ఆంధ్ర ప్రదేశ్ లో పేదలకు తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందించే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అన్న క్యాంటీన్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృష్ణా జిల్లా గుడివాడలో ఈ రోజు ప్రారంభిస్తారు. విజయవాడలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న అనంతరం చంద్రబాబు నాయుడు గుడివాడ సందర్శించి అన్న క్యాంటీన్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు. గుడివాడ 24 వ వార్డులోని రామబ్రహ్మం పార్కులో ఈ అన్న క్యాంటీన్ ను ముఖ్య మంత్రి ప్రారంభిస్తారు..

రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం వంద అన్నా క్యాంటీన్లను ప్రారంభించాలని లక్ష్యాన్ని నిర్దేశించుకోగా.. మొదటి అన్నా క్యాంటీన్‌ను ఈరోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుడివాడలో ప్రారంభిస్తున్నారు. మిగతా 99 క్యాంటీన్లను మంత్రులు, స్థానిక శాసన సభ్యులు వారివారి ప్రాంతాల్లో రేపు ప్రారంభిస్తారు.

-------------------------

తెలంగాణా రాష్ట్రాన్ని పటిష్టమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దడమే తమ లక్ష్యమని  ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. విదేశీ పర్యటన ముగించుకుని నిన్న హైదరాబాదు తిరిగి వచ్చిన ఆయన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ .... హైదరాబాదు ..., సికింద్రాబాదు ..., సైబరాబాదు మాదిరిగానే రాష్ట్ర ఉజ్వల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని మరొక నగరాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. హైదరాబాదు నగరం పెట్టుబడులకు అనువైన ప్రాంతమని ..., రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో విస్తృత స్థాయిలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు  పిలుపు నిచ్చారు. పెట్టుబడిదారులకు  తెలంగాణా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. 15 రోజుల తన విదేశీ పర్యటన ద్వారా తెలంగాణా రాష్ట్రానికి 31 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు సాధించామని రేవంత్ రెడ్డి తెలిపారు.

-------------------------

తెలంగాణా రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం ...., ఖమ్మం ..., మహబూబాబాద్ జిల్లాల పరిధిలోని పది లక్షల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు నిర్మించిన సీతారామ ఎత్తిపోతల పథకాన్ని ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ రోజు ప్రారంభిస్తారు. దశాబ్దాల కల సాకారం చేసే ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ముల్కలపల్లి మండలం పూసుగూడెం  వద్ద ఆయన పైలాన్ ను ఆవిష్కరిస్తారు. పంప్ హౌస్ మోటార్లు స్విచ్ ఆన్ చేసి పూజలు చేస్తారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా వైరా లో జరిగే బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు.

=====================